
# మన్ కీ బాత్

వాల్. 9

मन की बात 100

MANN KI BAAT 100



# MANN KI BAAT
## VOL.9

**Authors**
Sarda Mohan and Tanushree Banerji

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha

**Colourists**
Prakash Sivan and Prajeesh V. P.

**Layout Artist**
Akshay Khadilkar

**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

**TELUGU**

ISBN – 978-93-6127-035-2

Amar Chitra Katha Pvt. Ltd, January 2024

© Ministry of Culture, Govt of India, January 2024
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.





నా ప్రియమైన పిల్లలారా,

మీరు ఎంచుకున్న జీవితంలో మీలాంటి యువకులు మెరవడం చూస్తుంటే నాకు చాలా సంతోషం కలుగుతుంది. ఇది చదువుకు లేదా వృత్తికి సంబంధించిన జీవితమే అవ్వాల్సిన అవసరం లేదు - మీరు మీ అభిరుచిని అనుసరించడం మరియు మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి కృషి చేయడం చూస్తేంటే నాకు మన దేశ భవిష్యత్తుపై గొప్ప ఆశను కలిగిస్తుంది.

ఈ సంపుటిలో, సైక్లింగ్‌ను ఎంతగానో ఆస్వాదించిన వేదాంగి కులకర్ణిని మీరు కలుస్తారు, ఆమె ప్రపంచాన్ని సైకిల్ మీదచుట్టి వచ్చిన అతి పిన్న వయస్కురాలు!

తొమ్మిదేళ్ల క్రిష్ణీల్ అనిల్ రూబిక్స్ క్యూబ్ పట్ల ఎంతగానో ఆకర్షితుడయ్యి, అతను దానిని కళగా మార్చాడు. జిగర్ థక్కర్ సెరిబ్రల్ పాల్సీతో జన్మించాడు, అయితే అతను పారా స్విమ్మర్‌గా అవార్డు గెలుచుకున్నాడు.

అసాధారణమైన ఎంపికలను ఎంచుకోవడం ద్వారా ఆనందాన్ని పంచిన పెద్ద వయస్కులు కూడా ఉన్నారు. మీరా షెనాయ్ తన జీవితాన్ని వికలాంగుల సాధికారత కోసం గడిపారు, శ్రీధర్ వెంబు భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో యువతను మెరుగుపరచడానికి ఉపాధి కల్పించాలని నిశ్చయించుకున్నారు.


గుర్తుంచుకోండి, మీరు ఎంచుకున్న ఎంపికలు మీ జీవితం యొక్క నాణ్యతను పెంచుతాయి. మీ మనసు చెప్పింది వినండి మరియు సరైన నిర్ణయాలు తీసుకోండి.



# కంటెంట్స్



| | | |
|---|---|---|
| 1 | బడౌత్ గ్రామం | 3 |
| 2 | చంద్రకాంత్ కులకర్ణి | 5 |
| 3 | చిన్మయ్ మరియు ప్రద్న్య పాటన్కర్ | 7 |
| 4 | హీరామన్ కోర్వా | 10 |
| 5 | జిగర్ థక్కర్ | 13 |
| 6 | క్రిష్నీల్ అనిల్ | 16 |
| 7 | మదురై చిన్న పిళ్ళై | 18 |
| 8 | మీరా షెనాయ్ | 21 |
| 9 | రింగ్ఫామి యంగ్ | 24 |
| 10 | శ్రీధర్ వెంబు | 27 |
| 11 | వేదాంగి కులకర్ణి | 30 |


బడౌత్ గ్రామం
ఇది సైన్స్ పీరియడ్ మరియు పిల్లలు సీవేజ్ డిస్పోసల్ గురించి నేర్చుకుంటున్నారు.
సీవేజ్ నీళ్ళని సరిగ్గా విసిరేయకపోతే, దాని వల్ల ఎన్నో రోగాలు వస్తాయి.
క్రిందటి నెల మా బిల్డింగ్ బయట సీవేజ్ పైప్స్ పేలిపోయాయి. చుస్తే వంతొచ్చింది!
ఆ వాసనతో ఎలా ఉండగలిగావు?
ఒక బ్రేక్ తీసుకొని మన్ కీ బాత్ కథ వినాలని ఉందా?
యాహు!
ఉంది!
హర్యానాలోని పంచకులలోని బడౌత్ గ్రామంలో -
అబ్బా! ఆ కాలువ నుంచి మురికి కంపు చాలా ఘోరంగా వస్తోంది.
నా పిల్లలకు తరచుగా రోగాలు వస్తున్నాయి. అది ఖచ్చితంగా చుట్టూ ఉన్న మురికి నీళ్ళ వల్లే అయ్యింటుంది.
ఆ గ్రామం ఆ మురికి నీళ్ల వల్ల ఇప్పటికే చాలా ఇబ్బందులను ఎదుర్కొంది.
నాకు ఇక్కడి నుంచి కూరగాయలు కొనాలని లేదు. ఇక్కడంతా చాలా మురికిగా ఉంది!
కానీ ఊరంతా ఇలానే ఉంది. మేము ఏమి చేయగలము?






*పల్లెటూర్లలో కౌన్సిల్


# చంద్రకాంత్ కులకర్ణి





* ఇస్లాం అనుచరులు ఇచ్చే విరాళం


ఒక రోజు -
నాకు ప్రతీ నెల ఇంత డబ్బు అవసరం లేదు. ఇందులో కొంత ఏదైనా మంచి పనికి డొనేట్ చేస్తాను.



అతను తన పెన్షన్‌లో కొంత భాగాన్ని స్వచ్ఛ భారత్ అభియాన్*కి విరాళంగా ఇవ్వడం మొదలుపెట్టారు, అది ప్రభుత్వం నిర్వహించే ఒక దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమం.
నేను క్రమం తప్పకుండా విరాళం ఇవ్వడానికి కొన్ని పోస్ట్-డేటెడ్ చెక్‌లను కూడా సిద్ధంగా ఉంచుతాను.
చంద్రకాంత్ తన విరాళాల గురించి ప్రధాని నరేంద్ర మోదీ గారికి లేఖ రాశారు.



ఈ గొప్ప సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తాను పూణేకి వచ్చినప్పుడు చంద్రకాంత్ మరియు అతని కుటుంబాన్ని కలవాలని ప్రధాని మోదీ కోరారు.
సర్, ఈ 52 చెక్కులు స్వచ్ భరత్ అభియాన్ కోసం. ఇది నా జాతికి నేను చేయగలిగిన అతి చిన్న సహకారం.
మీరు ఒక నిజమైన హీరో చంద్రకాంత్ గారు.
ఆయన దాని కోసం రూ. 2,60,000 డొనేట్ చేశారు.



ప్రధాని రేడియో షో మన్ కీ బాత్‌లో చంద్రకాంత్ సహకారం కూడా ప్రస్తావించబడింది.
చంద్రకాంత్ కులకర్ణి కంటే మనకు స్ఫూర్తిదాయకంగా ఎవరూ ఉండలేరు. అలాంటి వారే మన నిజమైన బలం.


*క్లీన్ ఇండియా మిషన్


# చిన్మయ్ మరియు పద్న్య పాటన్కర్











*అమెరికాలో ఒక రాష్ట్రం





*అంతర్జాతీయ యోగా దినోత్సవం.


# హీరామన్ కోర్వా




ఆరోజుటి మన్ కీ బాత్ కథ వినడానికి పిల్లలంతా సిద్ధంగా ఉన్నారు.
మేము ఇప్పుడే సంస్కృతం పరీక్ష రాసాము సర్. ఇప్పుడు మేము రిలాక్స్ అవ్వడానికి ఒక మంచి కథ కావాలి.
నిజమే! ఎలాగైనా ఇప్పుడు ఎవరూ సంస్కృతం మాట్లాడరు కదా. మరి మనం దాన్ని ఎందుకు నేర్చుకోవాలి?
ఆ భాష మాట్లాడేవారు ఉన్నారు. అంతేకాకుండా, అది రాకపోతే మన పురాతన గ్రంథాలను నువ్వు ఎలా చదువుతావు?
రామాయణం ఇంకా మహాభారతం లాంటివా?
అవును. ఎవరూ ఉపయోగించకపోవడంతో కనిపించకుండాపోతున్న భాషలు భారతదేశంలో ఎన్నో ఉన్నాయి. ఈ ఆలోచన ఝార్ఖండ్‌లోని సింజోకి చెందిన హీరామన్ కోర్వాకి వచ్చింది.
హిరామన్‌ని  తన తెగ యొక్క భాష అతనిని ఆకర్షించడం మొదలుపెట్టినప్పుడు తను ఒక చిన్న పిల్లవాడు.
నానమ్మ మాట్లాడుతున్నప్పుడు, ఆవిడ మాటల్లో ఒక భావం ఉంది.
అదే ఒక 'భాషకి' ఉన్న బలం.


కానీ ఇప్పుడు చాలా తక్కువమంది ఆ భాష మాట్లాడుతారు. కొంతకాలానికి దాన్ని అందరూ మర్చిపోతారు.
ఆ ఆలోచన మా అందరినీ బాధిస్తుంది. అలా జరిగితే చాలా బాధగా ఉంటుంది.
కోర్వా తెగలో కేవలం 6,000 మాత్రమే ఉంటారు.
హిరామన్ ఒకటి నిశ్చయించుకున్నారు.
నానమ్మా, నేను కోర్వా భాషలోని అన్ని పాదాలను ఈ డైరీలో సేకరిస్తాను. నువ్వు నాకు సహాయం చేయాలి.
తప్పకుండా చేస్తాను. అసలు మీరు అది మాట్లాడారు కదా.
త్వరలో హిరామన్ డైరీ నిండటం మొదలయింది.
ఈరోజు నేను మూడు పదాలు తెలుసుకున్నాను. గ్రామం అంటే ఊంగా, ధోరోజ్ అంటే భస్మం ఇంకా లేటె జొంఆహ్ అంటే తిందాం అని!
సెకండరీ స్కూల్ పూర్తి చేసిన తర్వాత, హిరామన్ గర్వా*లోని గోవింద్ ఉన్నత పాఠశాలలో ప్రవేశం కోసం ప్రయత్నించారు, కానీ -
అడ్మిషన్ ఫీజు చాలా ఎక్కువగా ఉంది అమ్మా.
అయితే మన కొన్ని కోళ్లను అమ్మేసి డబ్బు తీసుకొస్తాము. నువ్వు చదువుకోవడం ఆపకూడదు.


*ఝార్ఖండ్‌లోని ఒక ఊరు



గోవింద్ హైస్కూల్ ప్రిన్సిపాల్ హిరామన్‌ను మరింత చదవమని ప్రోత్సహించారు. ఇంతలో కోర్వా పదాలున్న డైరీల సంఖ్య పెరుగుతూ వచ్చింది.
ఇది నా ఆరవ డైరీ
హిరామన్ 12 సంవత్సరాలుగా తన మాతృభాష నుండి పదాలను సేకరించారు...
...కానీ దాన్ని డిక్షనరీగా పబ్లిష్ చేయడానికి ఆయన దగ్గర డబ్బు లేదు.
కోర్వా డిక్షనరీకి ఆర్థిక సహాయం చేయాలని మా అసోసియేషన్ నిర్ణయించింది.
చాలా ధన్యవాదాలు సార్.
చివరికి జార్ఖండ్‌లోని పలాము యొక్క మల్టీ-ఆర్ట్ అసోసియేషన్ అతనికి సహాయం చేసింది.
నా తెగకు చెందిన చాలా మంది వ్యక్తులతో మాట్లాడటం వల్ల ఈ 50 పేజీల డిక్షనరీకి తయారయింది. ఇందులో జంతువులు, పక్షులు, రంగులు, దుస్తులు, ఇంట్లో వాడే సామాను మరియు మన రోజువారీ జీవితంలో ఉపయోగించే ప్రతిదాని పేర్లు ఉన్నాయి.
कोरवा भाषा शब्दकोष
ఒక సంఘం దాని భాష మరియు సంస్కృతి ద్వారా గుర్తించబడుతుంది. దాన్ని మరచిపోవడం వల్ల మనం మన గుర్తింపును మరచిపోతాం.
कोरवा भाषा शब्दकोष

# జిగర్ థక్కెర్




ఏమైంది చరణ్?
నేను మన లోకల్ బాస్కెట్‌బాల్ టీమ్‌లో చేరడానికి ప్రయత్నించాను సర్. కానీ నేను తగినంత పొడవుగా లేనను నన్ను తీసుకోలేదు.
ధైర్యంకోల్పోవద్దు చరణ్. వాళ్ళు తప్పుని నిరూపించు. జిగర్ థక్కెర్ అనే యువకుడి గురించి నేను మీకు చెప్తాను, అతను అనేక సమస్యలను ఎదుర్కొని అవార్డును గెలుచుకున్న ఈతగాడిగా ఎదిగాడు.
జిగర్ థక్కెర్ జూన్ 1998లో గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జన్మించారు. కొన్ని నెలల్లో, అతని తల్లిదండ్రుల ఆనందం ఆందోళనగా మారింది.
అతని కాళ్ళు బలంగా ఉన్నాయని అనిపించట్లేదు. అవి పడిపోతూనే ఉంటాయి.
తను 9 నెలల వయసులో ఉన్నప్పుడు -
చెప్పాలంటే బాధగా ఉంది, జిగర్‌కు సెరిబ్రల్ పాల్సీ అనే డిసార్డర్ ఉంది.
అంటే ఏంటి?
అతని మెదడు తన శరీరాన్ని సరిగ్గా నియంత్రించలేదు. నడవడం, తిరగడం అతనికి ఇబ్బందిగా ఉంటుంది. అతని బ్యాలన్స్ కూడా ఎఫెక్ట్ అవుతుంది.
అంటే తను ఎప్పుడూ ఇతరుల మీద ఆధారపడాల్సిందేనా?
అవసరం లేదు. దానికి మనం తనకి సహాయం చేస్తాము.
ధైర్యాన్ని కోల్పోకుండా, జిగర్ తల్లిదండ్రులు అతన్ని ఫిజియోథెరపిస్ట్ వద్దకు తీసుకెళ్ళి ఎక్సర్సైజ్ చేయించడం మొదలుపెట్టారు.


జిగర్ ఎనిమిది సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు -
అతను చాలా మోటివేటెడ్‌గా ఉన్నాడు, కానీ తను ఇష్టపడే ఏదైనా క్రీడను మనం కనుగొనగలిగితే అది చాలా సహాయపడుతుంది. అది అతని కండరాలను బలపరుస్తుంది.
వాళ్ళు కొన్ని క్రీడలను ప్రయత్నించారు, కానీ ఏదీ పని చేయలేదు.
అప్పుడు ఆ ఫీజియోథెరపిస్ట్ స్విమ్మింగ్‌ని సజెస్ట్ చేసాడు.
లేదు. తనని పూల్‌లో కాపాడటం కష్టం. తను మునిగిపోవచ్చు.
ముందు నేను ఈత నేర్చుకుంటే, నేను కూడా తనతోపాటే ఎప్పుడూ పూల్‌లో ఉండచ్చు.
జిగర్ తల్లి ఈత నేర్చుకుంది మరియు వెంటనే జిగర్ కూడా నీటిలో దిగాడు!
హె హే!
తనకు ఇది నచ్చింది!
స్ప్లాష్
స్ప్లాష్
తర్వాతి సంవత్సరం, జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలో జిగర్ తన పాఠశాలకు ప్రాతినిధ్యం వహించాడు.
అక్కడ కూర్చున్న అబ్బాయికి 80% శరీరంపై నియంత్రణ లేదు అంటే నమ్మగలరా? అతను అన్నీ సక్రమంగా ఉన్న పిల్లలతో పోటీ పడుతున్నాడు.
14 సంవత్సరాల వయస్సులో, జిగర్ చాలా స్ఫూర్తి మరియు ఆశయంతో ఉన్నాడు.
నేను జాతీయ పారా-స్విమ్మింగ్ పోటీలో పాల్గొనాలనుకుంటున్నాను. నేను దాని గురించి ఇంటర్నెట్‌లో చదివాను, మరియు జిమ్‌కి వెళ్లడం నేను సిద్ధం అవ్వడానికి నాకు సహాయపడుతుంది.
త్వరలో, జిగర్ ఒక రొటీన్ ఫాలో అవ్వడం మొదలుపెట్టాడు. ఉదయం పూట స్విమ్ చేసి , స్కూల్‌కి వెళ్లి, జిమ్‌లో శిక్షణ పొంది మళ్లీ స్విమ్మింగ్ ప్రాక్టీస్‌కు వెళ్లేవాడు.





*ఇంటర్నేషనల్ డ్యుయిష్ మెయిస్టర్‌షాఫ్టెన్, పారా స్విమ్మింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ జర్మనీ ద్వారా నిర్వహించబడుతుంది.

# క్రిష్ణేల్ అనిల్




*మలయాళంలో అమ్మ & నాన్న

^మలయాళంలో నాన్నా అని అర్థం


దేశాల జెండాల వంటి సాధారణ
ప్యాటర్న్స్ తో మొదలుపెట్టి...
అతను తన స్నేహితులు, ఉపాధ్యాయులు మరియు అథ్లెట్లు
మరియు సినిమా తారల చిత్రాలను రూపొందించాడు.
కొంతకాలానికి క్రిష్నీల్ పూర్తి స్థాయి
మొజాయిక్ పోర్ట్రెయిట్‌లను రూపొందించాడు.
ఈ వ్యక్తులలో కొందరు తన కళను సోషల్ మీడియాలో
షేర్ చేసారు, దాని వల్ల తను గుర్తింపును సంపాదించాడు.
క్రిష్నీల్ రాహుల్ గాంధీ మరియు ప్రధాని మోదీల మొజాయిక్
చిత్రాలను కూడా రూపొందించాడు. రాహుల్ గాంధీ ఆయనను
కలిశారు, ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో తన పేరు ప్రస్తావించారు
3x3 రూబిక్స్ క్యూబ్‌పై పట్టు సాధించిన తర్వాత, అతను అన్ని
ఆకారాలు మరియు సైజుల క్యూబ్స్ పరిష్కరించడం నేర్చుకున్నాడు.
అతని యూట్యూబ్ ఛానెల్, 'క్రిష్నీల్ అనిల్'లో, దాదాపు
200 వీడియోలు ఉన్నాయి. ఇందులో అతని మొజాయిక్
పోర్ట్రెయిట్‌ల టైమ్-లాప్స్ ఫుటేజ్, వివిధ క్యూబ్‌ల వీడియో
రివ్యూలు మరియు రూబిక్స్ క్యూబ్‌ను పరిష్కరించడంలో
ఇతరులకు సహాయపడే ట్యుటోరియల్‌లు ఉన్నాయి.
మొదట,
మీరు ఒక వైపు క్రాస్
గీయాలి.
తొమ్మిది సంవత్సరాల వయసు ఉన్న క్రిష్నీల్, క్యూబింగ్ పోటీలలో పాల్గొంటాడు మరియు
ఏదో ఒక రోజు ఆటగాడిగా మంచి ర్యాంక్ సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

# మదురై చిన్న పిళ్ళై





యజమాని*





*తమిళ్ నాడులో


^ అంటే తమిళంలో 'ధాన్యాగారం' మరియు 'శ్రేయస్సు' రెండూ



చిన్నా కూడా మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రచారం చేశారు.
మనం ఇలా కొన్నేళ్లుగా చేస్తున్నాం. మనం ఇకపై ఇతరులపై ఆధారపడటం లేదు.
మనం కూడా ఒకటి ప్రారంభించాలి!
అవును.
ఆమె అద్భుతమైన పని కారణంగా, కలనిజం యొక్క ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యురాలు అయ్యారు.
మీ వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఎందరో మహిళలు ఈ ఉద్యమంలో చేరారు.
తర్వాతి దశాబ్దాలలో తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలోని వందలాది గ్రామాల్లో ఈ ఉద్యమం విస్తరించింది.
మైక్రోఫైనాన్స్ మరియు కమ్యూనిటీ బ్యాంకింగ్ రంగంలో ఆమె చేసిన కృషికి, చిన్నా పిళ్లై 1999లో స్త్రీ శక్తి పురస్కారం పొందిన మొదటి గ్రహీతలలో ఒకరు.
ఆమె కథకు పొంగిపోయి, అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆమె పాదాలను తాకి గౌరవించారు.
ఆమెకు 2019లో పద్మశ్రీ కూడా లభించింది.
తమిళనాడులోని ఒక చిన్న గ్రామానికి చెందిన చదువుకోని వ్యవసాయ కార్మికురాలు చిన్న పిళ్లై, వారి పరిస్థితుల ప్రభావం వారి జీవితం మీద పడకుండా చూసుకునేవారందరికీ స్ఫూర్తి.

# మీరా షెనాయ్



అంత ధ్యాస పెట్టి ఏం చదువుతున్నావ్ శ్రేయస్?
ఇది చాలా ఆసక్తికరమైన కథ, సోనల్! ఇది అరుణిమా సిన్హా గురించి. పరిగెడుతున్న ట్రైన్‌లోంచి విసిరేయడంతో కాలు కోల్పోయిన ...
... ఆమె ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించింది!
చాలా మంది వైకల్యాలున్న వ్యక్తులు తమ జీవితాల్లో రాణించారు. మీరా షెనాయ్ వికలాంగులు వారి స్వంత సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు సహాయపడే ఒక వ్యక్తి.
ఆమె ఎదుగుతున్నప్పుడు, మీరా షెనాయ్‌కు ఇద్దరు వ్యక్తులు ఆమెకు స్ఫూర్తిని ఇచ్చారు. ఆమె తాత...
మీరా గుర్తుంచుకో, నువ్వు నీ సంపాదనలో పది శాతాన్ని వారికి ఇవ్వాలి
... ఉదార హృదయం కలిగిన సాధారణ వ్యక్తి...
... మరియు ఆమె తల్లి, స్టాక్ మార్కెట్‌ను నావిగేట్ చేయడం నేర్చుకుంది మరియు తన చిన్న ఆస్తిని తన కుమార్తెలకు గణనీయమైన సంపదగా మార్చింది.
పెళ్లయ్యాక నేను మెడిసిన్ చదివే అవకాశం కోల్పోయాను. కానీ మీరు, మీరు చేయాలనుకున్నవన్నీ చేయాలి.


మీరా పెద్దయ్యాక, పేద గ్రామీణ యువకులను భారతదేశంలో విశ్వాసం గల పౌరులుగా మార్చడంపై తనకు ఆసక్తి ఉందని గ్రహించింది.
రైతుగా ఉండడంలో తప్పేంటి? నేను రైతునే, మీ తాత గారు కూడా...
అవును! దాని వల్ల మనం ఎప్పుడూ పేదలుగానే ఉన్నాం.
వారు గ్రామాల్లో పేదరికం మరియు ఆకలిని చూస్తారు, అయితే సినిమాలు నగరాల్లోని యువకులను మోటార్‌బైక్‌లు మరియు మెరిసే దుస్తులతో చూపుతాయి. వారిని గైడ్ చేయాలి లేదా వారు తప్పు ఎంపికలను ఎంచుకోవచ్చు.
మీరా 2005లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోసం భారతదేశపు మొట్టమొదటి స్కిల్లింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎమ్ఎమ్) అని పిలుస్తారు.
మీరా కష్టాలను ఎదుర్కొంది, కానీ ఆమె కష్టపడి పని చేసింది మరియు ఈజీఎమ్ఎమ్ గొప్ప విజయాన్ని సాధించింది. అప్పుడు, ఒక రోజు -
ప్రపంచంలోని వికలాంగ యువతలో 80% మంది భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉన్నారని ఈ నివేదిక చెబుతోంది.
మనకు కావలసింది వికలాంగ యువత ఉద్యోగాలు పొందేందుకు సహాయపడే మంచి కార్యక్రమం. మీరు ఏమనుకుంటున్నారు, సుబోధ్?
అది గొప్ప ఆలోచన.
మీరా భర్త డాక్టర్ సుబోధ్ షెనాయ్ ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త.
నేను మొదట వైకల్యం ఉండి విజయవంతమైన వ్యక్తులను కలవాలి.
వైకల్యం ఉన్న వ్యక్తులు విజయాన్ని సాధించడానికి వారికి ఏది స్ఫూర్తి ఇస్తుంది అనే దాని గురించి మీరా చాలా నేర్చుకున్నారు. ఇదొక స్ఫూర్తిదాయకమైన - 'యూ క్యాన్' అనే పుస్తకంగా మారింది.




*చెవిటి వారు

**ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్


^కుంటివారు

# రింగ్‌ఫామి యంగ్





* కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయోరిసోర్స్ టెక్నాలజీ (ఐహెచ్‌బీటీ) సంయుక్త కార్యక్రమం


అవును, కానీ ఇప్పుడు అనేక రకాల యాపిల్స్ ఉన్నాయి.
చల్ల వాతావరణం అవసరం లేని 'తక్కువ చలి' రకం యాపిల్స్ ఉన్నాయి. మేము మీకు దాని గురించే చెప్పబోతున్నాము.
Training Programme
Industrial Research
OF HIMALAYAN
INDIA.
అవి పెరుగుతాయన్న గ్యారెంటీ ఇప్పటికీ లేదు. ఇంత రిస్క్ ఎవరు తీసుకుంటారు?
చాలా మందికి నమ్మకం లేదు, కానీ రింగ్‌ఫామి అలాంటి యాపిల్‌ల గురించి తాను చేయగలిగినదంతా తెలుసుకున్నారు.
మరుసటి సంవత్సరం ప్రారంభంలో ప్యాండమిక్ విస్తరించింది.
మనం ఇప్పుడు ఇంట్లోనే ఉండవలసి ఉంటుంది కాబట్టి, తక్కువ చలి యాపిల్‌లను పండించడానికి ప్రయత్నిద్దాం.
అవును. ప్రయోగానికి ఇది మంచి సమయం.
ప్రభుత్వం నుండి మద్దతుతో, రింగ్‌ఫామి మరియు మరికొందరు అన్నా, డోర్సెట్ గోల్డెన్ మరియు ఇతర తక్కువ చలి రకాలను నాటారు.
ఈ మొక్కలను జాగ్రత్తగా పెంచడం చాలా అవసరం.
సరే, అలా చేయడానికి మనకు కావలిసినంత సమయం ఉంది.
వారిద్దరూ మొక్కలకు అవసరమైన సంరక్షణ అందించారు. చెట్లు పెరగడం...
నేను 90 మొక్కలు నాటితే 85 బతికాయి.



... మరియు వికసించడం మొదలుపెట్టాయి. 2021లో -
యాపిల్స్! ఇన్ని ఉన్నాయి ఏంటి!
ఆ మొదటి సంవత్సరం, వారు దాదాపు 200 కిలోల యాపిల్లను ఉత్పత్తి చేశారు!
యాపిల్స్ ఎప్పుడూ పెరగని ప్రాంతంలో!
ఇది ఒక అద్భుతం!
ఆనందాన్ని జరుపుకోవడానికి, రింగ్‌ఫామి తన ఉత్పత్తులలో ఎక్కువ భాగాన్ని తన స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు.
రింగ్‌ఫామిని మన్ కీ బాత్‌లో ప్రస్తావించబడ్డారు మరియు ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ కూడా తనని ప్రశంసించారు.
ఈ ఆరోగ్యకరమైన పంటను చూడటం నాకు చాలా సంతోషంగా ఉంది. మీరు రిస్క్ తీసుకున్నారు మరియు మీ కృషి మా హార్టీకల్చర్ రంగం మీద నాకు గొప్ప ఆశను కలిగిస్తుంది.
అతను, డబ్బుతో కూడుకున్న రివార్డును కూడా అందుకున్నారు.
ఈ డబ్బుతో, మనం మన యాపిల్ తోటలను విస్తరించవచ్చు.
ఉఖ్రుల్‌లో మనకు కోల్డ్ స్టోరేజీ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ సౌకర్యాల అవసరం కూడా ఉంటుంది. అది మనకు ఇంకా ఇతర రైతులకు సహాయం చేస్తుంది. మన ఉత్పత్తులు ఎక్కువ కాలం నిలువ ఉంటాయి మరియు మార్కెట్‌ను చేరుకోగలవు.
రింగ్‌ఫామి ఇప్పుడు ఇతర రైతులకు యాపిల్ సాగులో శిక్షణ ఇవ్వబోతున్నారు, దాని ద్వారా మణిపూర్ వారు, వాళ్ళు సొంతంగా ఇంట్లో పండించిన యాపిల్‌లు ఉన్నాయని గొప్పగా చెప్పుకోవచ్చు.

# శ్రీధర్ వెంబు





*నాన్న

^న్యూజెర్సీ, యుఎస్ఏలోని ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయం.




శ్రీధర్ కూడా వ్యాపారం మొదలుపెట్టాలన్న స్ఫూర్తిని పెంచుకున్నారు. 1996లో -
మనం ఎంత కాలం అని వేరే వారికి పని చేస్తాము? మన సొంత కంపెనీ మొదలుపెట్టచ్చు కదా?
సోదరులం ఇప్పుడు వ్యాపార భాగస్వాములం కాబోతున్నాం!
ఇద్దరూ కలిసి అడ్వెంట్ నెట్ అనే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ హౌస్‌ను ప్రారంభించారు.
శ్రీధర్ మరియు అతని కుటుంబం అంచలంచెలుగా పెరిగింది.
నాలుగు సంవత్సరాలలో మన కంపెనీ రెవెన్యూ పది లక్షల డాలర్లు దాటింది.
ఇక మనల్ని ఎవరూ ఆపలేరు!
కంపెనీ పేరును 2009లో జోహో కార్పొరేషన్‌గా మార్చారు. తరువాతి దశాబ్దంలో, ఇది యూ.ఎస్.ఏ మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ సాంకేతిక సంస్థగా మారింది.
అయితే, వెంబు మనస్సులో వ్యాపారం మరియు లాభాల కంటే ముఖ్యమైన విషయాలు ఉన్నాయి.
నేను నా సొంత దేశానికి సహాయం చేయలేకపోతే ఈ విజయం సాధించి ప్రయోజనం ఏమిటి? నేను వెనక్కి వెళ్ళాలి. ఉపాధిని సృష్టించడానికి మరియు సాఫ్ట్‌వేర్ రంగంలో భారత దేశం ఎవరిమీద ఆధార పడకుండా ఉండేలా చేయడానికి నేను నా రీసోర్సులను ఉపయోగించాలి.
కొంతకాలానికి -
మనం తిరిగి భారతదేశానికి వెళ్లాలని నేను అనుకుంటున్నాను. నేను తమిళనాడులోని మాతలంపరై గ్రామంలో మన కార్యాలయాలను తెరవాలనుకుంటున్నాను.
ఇండియాకి తిరిగి వెళ్లడం మంచి ఆలోచనే.
కానీ ఒక గ్రామం నుంచి ఆపరేషన్లు ఎలా చూసుకుంటాము?
పెద్ద నగరాలు రద్దీగా మరియు కలుషితంతో ఉంటాయి, గ్రామీణ ప్రాంతాల్లో చాలా ప్రతిభ ఉంది. భారతదేశంలోని ప్రతి భాగానికి మనం అవకాశాలను తీసుకురావాలి.






*30,000 కోట్ల కంటే ఎక్కువ


# వేదాంగి కులకర్ణి



మీలో ఎంత మంది రోజు సైక్లింగ్ చేస్తారు?
నేను చేస్తాను.
నేను కూడా.
నేను కూడా చేస్తాను.
ఈ రోజు, నేను మీకు చెప్పబోతున్న కథ వేదాంగి కులకర్ణి అనే అమ్మాయి గురించి, ఆమె ప్రపంచాన్ని సైకిల్ మీద చుట్టి వచ్చిన అతి పిన్న వయస్కురాలు.
వేదాంగి కులకర్ణి సాహసాలు చేస్తూ పెరిగింది. పెరుగుతున్నప్పుడు, ఆమె ఇంట్లో ఎంత సేపు గడిపిందో, బయిట కూడా అంతే సేపు గడిపింది.
ఆహా, అదిరిపోయే హైక్ కదా.
ఈ వ్యూ ఎంత అందంగా ఉందో!
17 సంవత్సరాల వయస్సులో, వేదాంగి తన తల్లిదండ్రుల మద్దతుతో హిమాలయాలను చుట్టి రావాలని నిర్ణయించుకుంది.
బ్రోచర్‌ల ప్రకారం, ఆమె ఏ పర్యటనలోనైనా చేరడానికి చాలా చిన్నది.
మేము కారులో ఫాలో అవుతాము. అది సురక్షితంగా ఉంటుంది, తనకు స్వతంత్రంగా కూడా అనిపిస్తుంది.
రెండున్నర వారాలు మరియు 767 కిలోమీటర్ల తరువాత, వేదాంగి మనాలి నుండి శ్రీనగర్ వరకు సైకిల్‌పై ప్రయాణించింది.
హ్మ్మ్, తర్వాత ఎక్కడికి వెళ్ళాలి?


స్కూల్ చదువు పూర్తి చేసిన తర్వాత, ఆమె స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ చదవడానికి ఇంగ్లాండ్‌కు వెళ్లింది. ప్రజలు, స్థలం, సంస్కృతి - ఇవన్నీ చాలా భిన్నంగా ఇంకా అర్థం కాకుండా ఉన్నాయి.
నాకు ఇక్కడ ఫ్రెండ్స్ దొరుకుతారా? నేను ఇక్కడ సరిపోతానా?
అసలు మారనది ఏంటంటే, గొప్ప అవుట్‌డోర్‌ల పట్ల ఆమెకున్న ప్రేమ.
వేదాంగి ఆకాశం క్రింద సైకిల్ తొక్కుతుండగా, తన ఆలోచనలు అన్నీ కరిగిపోయాయి. తనకు స్వేచ్ఛగా అనిపించింది.
నేను సైకిల్‌తో ప్రపంచాన్ని చుట్టి రావాలనుకుంటున్నాను అలానే నేను వేగవంతమైన రికార్డ్‌ను అధిగమించగలనో లేదో చూద్దాం అనుకుంటున్నాను.
వేదాంగి నిర్ణయం తన జీవితాన్ని మార్చబోతోంది.
కాలేజీ పనులను చూసుకుంటూనే, తను ముందెప్పుడూ కష్టపడని విధంగా శిక్షణ పొందడం ప్రారంభించింది.
నేను విజయవంతం కావాలంటే శారీరకంగా మరియు మానసికంగా అత్యోన్నత స్థితిలో ఉండాలి.
మార్గాలు మ్యాప్ చేయబడ్డాయి, పేపర్ వర్క్ అయిపోయింది మరియు యాత్ర కోసం కొత్త సైకిల్ నిర్మించబడింది.
భలేగా ఉన్నాడు! నేను తనకి క్యాపచినో అని పేరు పెడతాను.
17 జూలై, 2018న వేదాంగి బయలుదేరింది.
ఆస్ట్రేలియా నుండి మొదలుపెట్టి, ఆమె 14 దేశాల గుండా సైకిల్ మీద ప్రయాణించింది.


కెనడాలో గ్రిజ్లీ ఎలుగుబంటి నుంచి తృటిలో తప్పించుకోవడం నుంచి...
... మరియు స్పెయిన్‌లో దొంగతనానికి గురవ్వడం...
రష్యాలో గడ్డకట్టే మంచులో క్యాంపింగ్ చేయడం వరకు...
...ఇది సులభమైన మార్గం కాదు.
కానీ, అనేక విధాలుగా, ఇది తనకు మంచి కూడా చేసింది. ఆమె కొత్త స్నేహితులను సంపాదించింది ...
...తనకు తన సామర్థ్యాలపై విశ్వాసం పెరిగింది...
... మరియు ఆమె 20వ పుట్టినరోజును ఆమె మార్గంలో జరుపుకుంది.
2018, 24 డిసెంబర్న, వేదాంగి ఆస్ట్రేలియాలో తిరిగి ముగింపు రేఖకు చేరుకుంది.
29,000 కిలోమీటర్లు. నేను సాధించాను!
ఆమె అనుకున్నట్లుగా దీన్ని వేగంగా పూర్తి చేసిన మహిళ అవలేదు కానీ, అది చేసిన అతి చిన్న వయస్కురాలు అయింది..
2023లో, వేదాంగి లేహ్-మనాలి హైవేను అత్యంత వేగంగా సైకిల్ చేసిన మహిళ అయింది. ఆమె ఇప్పుడు తన అనుభవాల గురించి మాట్లాడుతుంది.
ఓర్పు అనేది మానసిక స్థితి అని సైక్లింగ్ నాకు నేర్పింది.
ఇతర వ్యక్తులు వారి సొంత సాహసయాత్రలలో సహాయపడటానికి ఆమె 'ది అడ్వెంచర్ షెడ్' అనే పేరుతో ఒక సాహసయాత్ర నిర్వహణ సంస్థను మొదలుపెట్టింది.



मन की बात 100
MANN KI BAAT 100

# మన్ కీ బాత్

## వాల్. 9

మనసు పెట్టేవారికి అసాధ్యమైనది ఏదీ లేదు. వైకల్యాలు, పేదరికం, విద్య లేదా వనరుల కొరత ఏదైనా కావచ్చు, ప్రజలు తమ లక్ష్యాలను సాధించడానికి మరియు ఇతరులకు సహాయం చేయడానికి భారీ అడ్డంకులను అధిగమించారు.

మన్ కీ బాత్ యొక్క తొమ్మిదవ సంపుటం దేశం నలుమూలల నుండి వారు ఎదుర్కొన్న సవాళ్ల కంటే గొప్ప దృఢ సంకల్పం గురించి చెబుతుంది.

20 ఏళ్ల వయసులో అత్యంత వేగంగా సైకిల్‌తో భూగోళాన్ని చుట్టివచ్చిన వేదాంగి కులకర్ణి నుండి, యాపిల్ పెరగడం అసాధ్యంగా భావించే ప్రాంతంలో యాపిల్‌లను పండించిన రింగ్‌ఫామి మరియు ఏంజెల్ యంగ్, మరియు తనలాంటి గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా మారేందుకు సహాయం చేస్తూ కమ్యూనిటీ బ్యాంకింగ్ గ్రూపును ప్రారంభించిన మదురై చిన్న పిళ్లై వరకు. సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే అనడానికి ఈ కథలే నిదర్శనం.



₹99

www.amarchitrakatha.com
ISBN 978-93-6127-035-2